# కర్నూలు | నంద్యాల
# వార్త

4 సెప్టెంబర్ 2022 ఆదివారం పేజీలు 4

## శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం

**– అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిభద్రతో పోలీస్ బందోబస్తు – కలెక్టర్, ఎస్పీ**



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** నేడు ఆదివారం గణేష్ నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పోలీస్‌యంత్రాగానికి సూచించారు. నిమజ్జనం చెరువుకట్ట ప్రాంతంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి మాట్లాడారు. గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రత ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా పోలీస్ యంత్రాగాన్ని అదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యకర్తలు, భక్తులు, ప్రేక్షకులు తదితర 10 వేల మందికి సరిపోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాలు ప్రయాణించే 12 మార్గాలైన మున్సిపల్ ఆఫీసు, సంజీవనగర్, శ్రీనివాససెంటర్, సిటి బస్టాండ్, గాంధీచౌక్, కల్పానసెంటర్, బైర్మల్ వీధి, బంగారు అంగళ్ల వీధి, రాజ్‌థియోటర్, టెక్కె, సాయిబాబానగర్, ఎన్‌జిఓ కాలనీ, కోవెలకుంట్ల జంక్షన్, బొమ్మలసత్రం తదితర ప్రాంతాల్లో పోలీస్‌బందోబస్తుతో పాటు పికెటింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్, పారిశుద్ధ్య చర్యలు తీసుకోవడంతో పాటు ఊరేగింపు ప్రదేశాల్లో ముఖ్య కూడలి ప్రాంతాల్లో తాగునీటి వసతి ఏరా ్పటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను అదేశించారు. నిమజ్జన ప్రదేశంలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అర్‌అండ్‌బి అధికారులను అదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విదు ్యత్ సరఫరా చేయాలని అదేశించారు. చిన్నచెరువు, కుందూనది, కెసికెనాల్ సమీపంలో పుట్టీళ్లతో పాటు అవసరమైన స్టిమర్‌లను, లైఫ్‌జాకెట్స్, రోప్స్ మెటీరియల్‌తో సిద్ధంగా ఉండాలని, అగ్నిమాపక, మత్యశాఖలకు అదేశించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓకు అదేశిలించారు. ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఊరేగింపుకు రూటు మ్యాపు ప్రకారం పకడ్బంది ప్రణాళిక రూపొందించామని ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పోలీస్ యం త్రాగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా ముగించేలా సూచించారు. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చలంబాబు, ఆలూరు సత్యనారాయణ, రవీంద్రనాద్, నిమ్మకాయల సుధాకర్, దమామ్ శంకర్ తదితరులున్నారు.

## చేనేత హస్తకళలకు కేంద్రప్రభుత్వం చేయూత

● మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్



చేనేత హస్తకళను ప్రారంభిస్తున్న టిజీ వెంకటేష్

**కర్నూలు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి :** చేనేత హస్తకళలకు కేంద్రప్రభుత్వం చేయూతనిస్తూ ఎంతో సహకారాన్ని అందిస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అన్నారు. స్థానిక నంద్యాల చెక్‌పోస్టు నందు ఉన్న దేవీ ఫంక్షన్ హాల్ నందు కళాభారతి చేనేత,హస్తకళల మేళాను టిజీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిజీ వెంకటేష్ మాట్లాడుతూ చేనేత,హస్తకళలను ప్రతిఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక చేనేత,హస్తకళల అభివృద్ధికి ఎంతో చేయూతనిస్తూ,వాటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రజలు కార్పొరేట్ సంస్థలు చేసే ప్యాకింగ్‌లు చూసి మోసపోతూ అనవసరంగా డబ్బును వృధా చేసుకుంటున్నారని, నిజానికి చేనేత హస్త కళలతో చేసినవి వాటికంటే ఎంతో నాణ్యతగా ఉంటూ, అతితక్కువ ధరలలోనే ఉంటాయని టిజీ తెలిపారు. చేనేత హస్తకళల మీద ఆధారపడి కోట్లాది కుటుంబాలు ఉన్నాయని వాటిని ప్రజలు ప్రోత్సహిస్తూ వారిని ఆదుకోవాల్సిన అవసరం కూడ ఎంతో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాభారతి కోఆర్డినేటర్లు కిషోర్,సత్యనారాయణ,సముద్రాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# మా భూమి కబ్జా చేయడానికి మీరెవరు..!

ఆలూరు రోడ్డు లక్ష్మమ్మ అవ్వ అర్చు దగ్గర రోడ్డు పక్కనే ఉన్న రెండో బిట్టు ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలో గల స.నం 411ఎబిసిడిలో గల నాలుగెకరాల భూమిని అధికార పార్టీ పేరు చెప్పి మా అన్న గంగన్నతో చేతులు కలిపి వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి,వగరూరు లక్ష్మీకాంత్‌రెడ్డిలు కబ్జా చేస్తున్నారని మా భూమిలో సాగు చేస్తే దౌర్జన్యంతో అడ్డుకుంటున్నారని భాదితులు గిరప్ప,సరస్వతి,కుమారుడు దర్శన్‌లు ఆరోపణ చేశారు. వివరాల్లోకి వెళితే (భాదితుల మాటల్లోనే) తాతల నుండి 4111 భూమి నాన్నకు 4ఎకరాలు సంక్రమిస్తే మా నాన్నకు మేము ముగ్గురు వారసులం ఆ భూమిని 2015 లోనే ఏ,బి,సి,డిలుగా నాలుగు భాగాలు చేసి మా నాన్న మాకు పంచారు. చదువులు పూర్తయ్యాక ఉద్యోగ రీత్య ఈరాష్ట్రంలో ఉపాధి లేక మేము వేరే రాష్ట్రంలో ఉద్యోగం చేసుకుంటుంటే ఇదే అదనుగా భావించిన మా అన్న అధికార పార్టీ నాయకులతో చేతులు కలిపి లోలో పల డూప్లికేట్ డాక్యుమెంట్లు పుట్టిస్తున్నారని మాకు తెలిసింది.

**ఆదోని, ప్రభాతవార్త :** 2లో

## గ్రామాల అభివృద్దే జగనన్న లక్ష్యం..

– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



2లో

**ఆస్పరి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వైకాపా నాయకులు,గ్రామస్తులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల తీరు గురించి లబ్దిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య,డ్రైనేజీ,సిసిరోడ్లు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమం కింద రూ.5కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. సచివాలయాల పరిధిలో సమస్యల పరిష్కారానికి రూ.20లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆ నిధులను సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.10లక్షలు,తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణానికి మరో రూ.10లక్షలు ఖర్చుచేయడం జరుగుతుందని వివరించారు. అవ్వతాతల ఆశీర్వాదంతో రాష్ట్రప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకెళుతుందన్నారు. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల లబ్దిదారులకు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## టెంకాయల గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం

**- రూ.30 లక్షలు మేర ఆస్తినష్టం**

**- మంటలను అదుపులోకి తీసుకొచ్చిన ఫైర్ సిబ్బంది**





మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది



మీడియాతో మాట్లాడుతున్న కాంట్రాక్టర్ బుద్ధారెడ్డి

**కౌతాళం, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో శుక్రవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు రూ.30 లక్షలు దాకా ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.... ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయానికి సమీపంలోని టెంకాయల గోడౌన్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కన ఉన్న ప్రజలు, ఆలయ అధికారులకు, ఫైర్‌స్టేషన్‌కు సమాచారం తెలియజేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. తెలుగుదేశం నాయకులు బుద్ధారెడ్డి శ్రావణ మాసం వేలం పాటలో టెంకాయలు రూ.55 లక్షలు పాడుకుని దక్కించుకున్న విషయం విధితమే. శ్రావణమాసంలో పోగు చేసిన టెంకాయలు కొబ్బరి 18 టన్నులు, ఇతర సామగ్రి గోడౌన్‌లో భద్ర పరిచారు. అగ్ని ప్రమాదంలో 18 టన్నులు కొబ్బరి, ఇతర సామగ్రి కాలి బూడిద అయినట్లు బాధితుడు బుద్ధారెడ్డి తెలిపారు. దాదాపు రూ.30 లక్షలు మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు చెప్పారు. పరిశీలన జరిపిన అధికారులు సుమారు రూ.10 లక్షల వరకు ఆస్థినష్టం జరిగి ఉండొచ్చని అంచనా వేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎండోమెంట్ అధికారి ఈఓ వాణి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డికి, సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎవరైనా కావాలనే ఆ గోడౌన్‌కు నిప్పు పెట్టారా లేక షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు. గతంలో ఇలా ఎన్నడూ ఎప్పుడు జరగలేదని ఈ సంవత్సరం ఇలా జరిగిందని గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.

## తహాశీల్దార్‌ల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

- స్పందన అర్జీలను జవాబుదారి తనంతో పరిష్కరించండి – జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, డిఆర్వో

**నంద్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను స్వయంగా పరిశీలించి జవాబుదారి తనంతో నాణ్యతతో పరిష్కరించాని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, మండల తహాశీల్దార్‌లను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన అర్జీలపై సమీక్ష సమావేశం డిఆర్వో పుల్లయ్య అధ ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కలెక ్టర్ మాట్లాడుతూ నూతనంగా నంద్యాల జిల్లా అయినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 8 వేల స్పందన దరఖాస్తులు వచ్చాయని వీటిలో 4 వేల అర్జీలు రెవిన్యూశాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. సంబంధిత అర్జీలు ఎస్ఎల్ఏలోకి పోకుండా పరిష్కరించాలని తహాశీల్దార్ పనితీరులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చాల మంది అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకుండా అవసరమైన డాక్యుమెంటు తెప్పించుకోకుండా మొక్కుబడి రీతిలో స్పందన దరఖాస్తులను ఎండార్స్‌మెంట్ ఇచ్చి క్లోజ్ చేస్తున్నారని తెలిపారు.ప్రతిరోజు ఒక గంట సమయాన్ని స్పందన కోసం వెచ్చించి సంబధికులకు నోటీసులు జారీచేయడంతో పాటు అవసరమైన డాక్యుమెంట్లు, పోటోలు స్పందన పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆర్డీఓలు సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు స్పందన కేసులపై మండలాల వారిగా రిపోర్టులు సేకరించి సమర్పించాలని డిఆరో ్వ పుల్లయ్యను అదేశించారు. కోర్టు కేసులకు సంబంధించి కేసులవారిగి సమీక్షించారు. 15 కంటెంట్ కేసులు 209 ఇంటిరియమ్ కేసులున్నాయన్నారు. ఫైనల్ ఉత్తర్వులను అమలుచేయాలని కలెక ్టర్ మండల తహాశీల్దార్‌లను అదేశించారు. సమావేశంలో జిల్లాని అన్ని మండలాల తహాశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 232 క్వింటాళ్ళ అక్రమ బియ్యం పట్టివేత



అక్రమబియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

**నందవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** విజిలెన్స్ అధికారులు శనివారం మండల పరిధిలోని గంగవరంలో భారీగా రేషన్ బియాన్నిపట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే స్టాక్ పాయింట్ నుంచి ట్రాక్టర్‌లోకి రేషన్ బియ్యాన్ని లోడ్ చేస్తుండగా విజిలెన్స్ అధికారులు దాడులు చేసి అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించారు. రాబడిన సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్ ్స మెంట్ ఎస్ పి డా.తిరుమలేశ్వర్‌రెడ్డి అదేశాలతో విజిలెన్స్ సిఐ నాగరాజు యాదవ్, తహాశీల్దార్ రఘువీరా ఎస్ఐ హనుమంతయ్య అకస్మికంగా దాడులు జరిపి అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేస్తు ్న్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గంగవరం శివారులోని మంత్రాలయం రోడ్డు నందు గంగవరం గ్రామానికి చెందిన వీరుపాక్షిరెడ్డి పొలంలో స్టాక్ చేసి ట్రాక్టర్‌లోకి బియ్యం బస్తాలను లోడ్‌చేస్తుండగా విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. మొత ్తం 232.12 క్వింటాళ్ళ (470 సంచులు) బియ్యాన్ని సా ్వధీనం చేసుకొని ట్రాక్టర్‌ను సీజ్‌చేయడంతో పాటు విరుపాక్షిరెడ్డి నిందితున్ని అరెస్టుచేయడం జరిగిందన్నారు. పట్టుబడిన బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు ముగతిలోని ఎం ఎల్ ఎస్ పాయింట్‌కు తరలించారు. ఈమేరకు నందవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ జనార్ధ ్న రావు, స్వామి, విఆర్ఓ రమేష్, ఎ ఓ జి రూపాస్, విజిలెన్స్ కానిస్టేబుల్ జిలాని, వేణు తదితరులు పాల్గొన్నారు.


GPCET
G.PULLAIAH COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous)
Accredited by AICTE, New Delhi / NAAC Accrediation with 'A' Grade
Accredited by NBA (CSE, ECE & EEE) / Permanently Affiliated to JNTUA / Nandikotkur Road, Venkayapalli (V), Kurnool-518452.
Andhra Pradesh, Phone: 77998 88433.

NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH CATEGORY - B - NRI SEATS

Applications are invited from eligible candidates for admission into the following I B.Tech., courses under 15% Category – B – NRI seats for the academic year 2022 – 23.Tution Fee of US $ 5,000(US Dollars) Per annum shall be paid by the candidate admitted under this category.

| B..Tech Course | CAI | CIV | CSD | CSE | CSM | CSO | ECE | EEE | MEC |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Category - B - NRI | 18 | 9 | 9 | 27 | 9 | 9 | 27 | 9 | 9 |

Application form can be downloaded from the College website or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the requisite documents is 10-09-2022. Incomplete applications will not be considered. For more details visit college website : www.gpcet.ac.in

Date: 03-09-2022 Sd/- Secretary

RAVINDRA COLLEGE OF ENGINEERING FOR WOMEN
Accredited by AICTE, New Delhi |NAAC Accrediation with 'A+' Grade
Accredited by NBA (CSE & ECE) | Permanently Affiliated to JNTUA|
Nandikotkur Road, Venkayapalli (V), Kurnool - 518452 Andhra Pradesh. Phone No: 7799888433

NOTIFICATION FOR ADMISSION INTO I B.TECH CATEGORY – B NRI SEATS

Applications are invited from eligible candidates for admission into the following I B.Tech., courses under 15% Category – B – NRI seats for the academic year 2022 – 23.Tution Fee of US $ 5,000(US Dollars) Per annum shall be paid by the candidate admitted under this category.

| B..Tech Course | CAI | CSD | CSE | ECE |
|---|---|---|---|---|
| Category - B - NRI | 9 | 9 | 27 | 9 |

Application form can be downloaded from the College website or obtained from the office of the college during working hours. The last date for submission of application along with the requisite documents is 10-09-2022. Incomplete applications will not be considered. For more details visit college website : www.recw.ac.in

Date: 03-09-2022 Sd/- Secretary



www.kimshospitals.com
KIMS HOSPITALS™ KURNOOL



అన్ని రకాల ఎమర్జెన్సీ మరియు సూపర్ స్పెషాలిటీ సేవలు ఒకేచోట.

క్లినికల్ స్పెషాలిటీస్:
• న్యూరాలజీ • కార్డియాలజీ • కార్డియోథొరాసిక్ సర్జరీ
• న్యూరోసర్జరీ • ఆర్థోపెడిక్స్ • పీడియాట్రిక్ కార్డియాలజీ
• నెఫ్రాలజీ • ఇ.ఎన్.టి • సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
• యురాలజీ • నియోనటాలజీ • మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
• స్పైన్ సర్జరీ • రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ • పీడియాట్రిక్స్ & గైనకాలజీ

కడుపు నొప్పి, లివర్ & ఇతర గ్యాస్ట్రో సమస్యలతో బాధపడుతున్నారా?
ఇప్పుడు మన అందరికీ అందుబాటు ధరలో గ్యాస్ట్రో సేవలు మీ కిమ్స్‌కర్నూలులో

~~₹6,000/-~~ విలువగల పరీక్షలు ఇప్పుడు
కేవలం ₹1499/- కు మాత్రమే

సమయం: ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 వరకు
ఈ ప్యాకేజీ సెప్టెంబర్ 24 వరకు మాత్రమే.

ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాలలో కన్సల్టేషన్ సదుపాయం లేదు.

అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి:
08518 - 352000 / 267000

*నిబంధనలు & షరతులు వర్తిస్తాయి.

కిమ్స్ కర్నూలు హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్
69/213 - K-9, జొహరాపురం రోడ్, జొహరాపురం, కర్నూలు - 518 004, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

## గ్రామాల అభివృద్దే జగనన్న లక్ష్యం..



(మొదటి పేజీ తరువాయి ) :

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లేశ్వరి,వైకాపా ఆస్పరి,ఆలూరు మండల కన్వినర్లు పెద్దయ్య,వీరేష్,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,జడ్పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త మాజీ కన్వీనర్ రామాంజనేయులు,సొసైటీ చైర్మన్ గోవర్ధన్,మాజీ చైర్మన్ కేశవరెడ్డి,చిన్నహోతూరు సర్పంచ్ హరికృష్ణ,సీనియర్ పాత్రికేయుడు వెంకన్న, మాజీ జడ్పిటిసి రాంభీమ్‌నాయుడు, పురుషోత్తంరెడ్డి,ఎంపిటిసి లక్ష్మీ,రాధాకృష్ణ,మాజీ ఎంపిటిసి మురళీమోహన్,బసవరాజు,శివ,లక్ష్మన్న,రాజన్న,నాయుడు,చిన్నరెడ్డి,సోమన్న, వెంకటేష్,భీమన్న,శంకర్,నాగరాజు,రంగయ్య,సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు పాల్గొన్నారు.

## రామాపురంలో గడప
# గడపకు మన ప్రభుత్వం

- సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం పలికిన రామాపురం గ్రామ ప్రజలు
- ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**అవుకు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో 2వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులతో కలిసి నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి మూడేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రజల నుంచి తెలుసుకోవడమే కాకుండా ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకుని అర్హులైన వారికి పరిష్కారం చూపాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో భాగంగా 3648కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ప్రజాసమస్యలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా తెలుసుకోవడం జరిగిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యలను తీరుస్తున్నరన్నారు.ఆనాడు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తరువాత కరోనా లాంటి మహమ్మారి ఆర్థిక వ్యవస్థను కుదిపేసినా కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలియజేశారు.గతంలో టీడీపీ పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు అమలుకాని 600 హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలుచేయలేదని తెలియజేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సాధ్యంకాని హామీలను కూడా నెరవేర్చిందని తెలియజేశారు.ప్రజల కోసం కష్టపడే నాయకుడిని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,సర్పంచ్ చౌడమ్మ,ఎంపిటిసి పేరం వెంకటసుబ్బారెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకులు బొబ్బల మదనగోపాల్‌రెడ్డి,సుంకవెంకటేశ్వ రరెడ్డి,విశ్వనాథరెడ్డి, ఆర్. రామసుబ్బారెడ్డి,బాలనాగిరెడ్డి,గిరి,ప్రమోద్ గౌడ్,రామారావు,బచ్చన్ శ్రీనివాసరెడ్డి,ప్రకాష్ గౌడ్,బస్టాండ్ రమేష్‌రెడ్డి,బోయ రామచంద్రుడు,వడ్డె పుల్లయ్య,మండల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాన్ని ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

# నేడే బనగానపల్లెలో గణేష్ నిమజ్జనం

- పట్టణంలో 50కూడళ్లల్లో గణేష్ మండపాలు
- నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు
- నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోండి-సీఐ సుబ్బరాయుడు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఆగస్టు 31న వినాయక చవితి పండుగ రోజున వివిధ ప్రధాన కూడళ్లల్లో కొలువై పూజలందుకుంటున్న గణనాధులను ఆదివారం సాంప్రదాయబద్దంగా నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.కోవిడ్ ఆంక్షల నేపథ్యంలో రెండేళ్లుగా వినాయక చవితి పండుగను ఇళ్లకే పరిమితమై జరుపుకున్నారు.నిమజ్జనం కార్యక్రమం కూడా ఆంక్షల నడుమ పరిమిత సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరిగింది.కాగా ఎలాంటి ఇబ్బందులు,ప్రత్యేక ఆంక్షలు లేకపోవడంతో హిందూ బంధువులు ఘనంగా ఎంతో సందడిగానే పండుగను జరుపుకున్నారు.అదే రోజు పలు ప్రాంతాల్లో,వీధుల్లో,ఆలయాల్లో గణేష్ విగ్రహ ప్రతిమలను కూర్చోబెట్టి ఆ గణనాయకునికి నిత్య పూజలు సాంప్రదాయ వేడుకలతో స్వామిని కొలుస్తూ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణంలో మొత్తం 50కూడళ్లల్లో గణేష్ ప్రతిమలు ఏర్పాటయ్యాయి.వాటిని ఆదివారం నిమజ్జన శోభయాత్ర కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిపేందుకు మండపాల నిర్వాహకులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఈ ఏడాది మండలంలో,పట్టణంలో పెద్ద సంఖ్యలో మండపాల ఏర్పాటుకు హిందూ సోదరులు ఉత్సాహం చూపారు.నిమజ్జనం జరిగే కైప చెరువు వద్దకు వెళ్లి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.గణేష్ ఉత్సవాల నిర్వాహణలో మండల ఉత్సవ కమిటీ కూడా ఎంతో శ్రద్ధ చూపడంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేవు.ఐదు రోజులపాటు నిర్విఘ్నంగా పూజలందుకుంటున్న గణనాయకుల విగ్రహాలను ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు నిమజ్జనానికి తరలిస్తామని నిర్వాహకులు తెలిపారు.బనగానపల్లె-టంగుటూరు రహదారిలోని కైప చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని వినాయక చవితి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దమ్మాల వెంకటసుబ్బయ్య,కార్యఅధ్యక్షుడు లాయర్ టి.మాధవరెడ్డిలు శనివారం తెలిపారు.మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు అన్ని జాగ్రత్తలు పాటించి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనం ఊరేగింపు చేపట్టాలని ఆయన కోరారు.అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గంలో వినాయకచవితి వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రోత్సాహం ఎంతైనా ఉందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో,పట్టణంలో మండపాలలో విగ్రహాల ఏర్పాటుకు,నిమజ్జనం జరిగే కైప చెరువు వద్ద వేదికను విద్యుత్ సౌకర్యాల కల్పనలో సహకరించిన వివిధ శాఖల అధికారులకు,ప్రధానంగా పోలీస్‌శాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలా ఉండగా పట్టణంలో నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పెద్ద సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశామని,ట్రాఫిక్‌కు అంతరాయంలేకుండా శోభయాత్ర నిర్వహించుకోవాలని సీఐ తెలిపారు.



కైప చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న సీఐ సుబ్బరాయుడు

## సిపిఐ 24వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**ఆస్పరి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** అక్టోబరు 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విజయవాడ మహానగరంలో నిర్వహించే సిపిఐ 24వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల సమితి సమావేశాన్ని మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మృతిచెందిన సిపిఐ నాయకుల పట్ల కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎనలేనిదని సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తీర్మాణం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని ఆరోపించారు. విజయవాడ జాతీయ మహాసభలకు 30దేశాల నుండి సందేశం ఇవ్వడానికి ఇతర దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని వీరితో పాటు దేశంలో 29రాష్ట్రాల అగ్రనాయకులు ప్రతినిధులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ జాతీయ మహాసభలో బిజెపిని ఓడించడానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులు అని ప్రజలకు తెలియజేయడానికి ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు,సానుభూతిపరులు పాల్గొని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,ఆంజనేయ,ఉరుకుందప్ప, మాజీ సర్పంచ్ శరవన్న,శ్రీనివాసులు,బడేసాబ్,కృష్ణ,హనుమంతు,రంగన్న,రామాంజనేయులు, నరసప్ప,దస్తగిరి,వెంకటేశు,వీరేష్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మన్న,రమేష్,రంగప్ప, దస్తగిరి,లేపాక్షి,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఈశ్వర్,ఏఐటియుసి నాయకులు హనుమంతు, చంద్రశేఖర్,గోరంట్ల, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఓటరుకార్డుకు ఆధార్ అనుసంధానం తొందరగా పూర్తి చేయండి



**చిప్పగిరి,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తొందరగా పూర్తి చేయాలని బిఎల్ఓలకు తహశీల్దార్ లక్ష్మినారాయణ సూచించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలు,సచివాలయ సిబ్బంది ఓటర్లకు అవగాహన కల్పించి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 45శాతం ఆధార్ అనుసంధానం పూర్తయిందని నియోజకవర్గంలో ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంలో మొదటి స్థానంలో చిప్పగిరి మండలం ఉందని మిగిలిన వాటిని తొందరగా పూర్తి చేయాలని బిఎల్ఓలకు తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు కూడ స్వచ్ఛంధంగా ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం జరిగేలా చూడాలని బిఎల్ఓలకు సూచించారు.

## నూతన ఎంఈఓను కలిసిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం

**ఆలూరు రూరల్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** నూతనంగా ఆలూరు మండల విద్యాశాఖ అధికారిగా ప్రభుత్వం నియమించిన కొమలాదేవి పదవి భాద్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆలూరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం శనివారం నూతన ఎంఈఓ కొమలాదేవిని కలిసి బొకె అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజల్స్ పాఠశాల యాజమాన్యం సునీల,ఫ్లోరెన్స్,ప్రగతి పాఠశాల హెచ్ఎం గురునాథ్,శ్రీకృష్ణ దేవరాయ హెచ్ఎం,వివేకానంద,షాజి పబ్లిక్ పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకు వచ్చిన వారిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించాలి



**ఆదోని,సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** ఆరోగ్యశ్రీ ట్రస్టులో డేటాఎంట్రీ(కంప్యూటర్)ఆపరేటర్‌గా విధులు నిర్వహించేందుకు మెరిట్ వచ్చిన వారిని నియమించాలని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కర్నూలు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ట్రస్టులో డేటా ఎంట్రా ఆపరేటర్ ఉద్యోగానికి మెరిట్ తక్కువ ఉన్న వారిని నియమించడం చాలా భాదాకరమన్నారు. మెరిట్ 13.95ఉన్న వారిని కాకుండ 12.45తక్కువగా ఉన్న వారిని నియమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నోటిఫికేషన్ తేదీలో జరగాల్సిన పరీక్షలు జరగలేదని ఇష్టారాజ్యంగా పరీక్షలు నిర్వహించారన్నారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టులో మూడు ఉద్యోగాలు ఖాళీగా ఉండగా వాటికి పరీక్షలు నిర్వహించి మెరిట్ తక్కువగా ఉన్న వారిని ఉద్యోగానికి ఎంపిక చేయడం మంచిపద్ధతి కాదన్నారు. అలాగే జాబితా లిస్ట్‌లో అభ్యర్తుల పేర్లు కూడ తప్పుగా ఉన్నాయన్నారు. కావున నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ వేయాలన్నారు. జిల్లా అధికారులు సిఎం జగన్ ఆదేశాలు జీఓ ప్రకారం అమలు చేయడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులను బదిలీ చేసి,ఏసిబి,విజిలెన్స్ వారు విచారణ చేపట్టాలని కోరారు.

## రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన డైరెక్టర్



**నందికొట్కూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని షాదీఖానాల భవన నిర్మాణాలు, ఇతర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దు ఆకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌షకూర్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరి ఇంతియాజ్ బాషాను కలిసి వివరించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆదేశాల మేరకు మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లుగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సలాంఖాన్, నూరఅహ్మద్, వలి, జాఫర్‌హుశ్సేన్ పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ సిబ్బందికి మెమోలు

**మిడుతూరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో ఇటీవల జేసి మౌర్యారెడ్డి ఆకస్మికంగా పర్యటించిన సమయంలో గైర్హాజరయిన సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు యం.పి.డి.ఓ.జి.యన్.యస్.రెడ్డి చెప్పారు. మిడుతూరు సచివాలయం 1లో అగ్రికల్చర్ సహాయకులు అశోక్‌కుమార్, మహిళా పోలీసు భాను, 2వ సచివాలయంలో మహిళా పోలీసు శాంతి, వెల్ఫేర్ సహాయకులు మౌలాలి,హార్టికల్చర్ చంద్రకళ, ఎ.ఎన్.ఎం.రామతులశమ్మ, సర్వేయర్ సుధారాణిలకు మెమోలు జారీ చేశారు.

## 'పదోన్నతుల్లో పాఠశాల సహాయకులకు అన్యాయం'



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డి

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** లెక్చరర్ల పదోన్నతుల్లో పాఠశాల సహాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరావాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి పెర్కొన్నారు. శనివారం మండలంలోని కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె, కనకాద్రిపల్లె, పెట్నికోట తదితర గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలు, డిమాండ్లపై వారితో చర్చించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళతామని ఆయన పెర్కొన్నారు. జూనియర్ లెక్చరర్ల పదోన్నతులకు అన్నివిధాలా అర్హతలు వున్నా పాఠశాల సహాయకులకు అవకాశం కల్పించక పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి, వేమనారాయణరెడ్డి, వైవి సుబ్బారెడి ఒడ, శ్రీనివాసరెడ్డి, ఓబుల్‌రెడ్డి, విజయప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరుఐడితో ఆధార్‌ను అనుసంధానం చేసుకోండి

– తహశీల్దార్ రాజేశ్వరి –ఈనెల4న స్పెషల్ క్యాంపైన్ డే



మాట్లాడుతున్న పి.రాజేశ్వరి

**వెల్దుర్తి,సెప్టెంబర్3, ప్రభా తవార్త :** ప్రతి ఓటరు తమ ఓటరు ఐడితో ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని మండల తహశీ ల్దార్ పి.రాజేశ్వరి అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ జిల్లాఎన్నికల అధికారి,జిల్లాకలెక్టర్ పి.కోటేశ్వ రరావు ఆదేశాల మేరకు ఈనెల4న ఆదివారం స్పెషల్ క్యాంపైన్‌డే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఓటర్ఐడికార్డు, ఆధార్‌కార్డును తీసుకెళ్లి బిఎల్ఓల ద్వార అనుసంధానం చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల అధికారులు,ప్రజాప్రతినిధులు సహాకారం అందించాలన్నారు.

## నేడే స్పెషల్ ఓటర్‌తో అధార్ అనుసంధాన ప్రక్రియ



మాట్లాడుతున్న రెవిన్యూ డివిజన్ అఫీసర్

**నందవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నందవరం మండలంలో నేడే స్పెషల్ ఓటర్‌కు అధార్ అనుసంధాన ప్రక్రియ మండల తహాశీల్దార్ రఘువీరా అన్నారు. ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అదోని రెవిన్యూ డివిజన్ రామకృష్ణ అదేశాలమేరకు అదివారం ప్రతే ్యక స్పెషల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ప్రతిగ్రామంలో సవరణ 2022లో భాగంగా ఓటర్ కార్డులకు అధార్‌కార్డు అనుసంధానమునకు 6బి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలన్నారు. 144 ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నందవరం మండలం నందు బూత్‌స్థాయి అధికారులందరికి 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో గల ఓటర్‌కార్డులకు అధార్‌కార్డు అనుసంధానం చేయవలేనని తెలిపారు. అదేరోజు సాయంత్రం 5 గంటల వరువాత ఓటర్‌కార్డులకు అధార్‌కార్డు అనుసంధానం చేసిన రిపోర్టులను పంపాలని బూత్‌స్థాయి అధికారులకు అదేశించారు. ప్రతిగ్రామంలో ఉన్నతాధికారుల పర ్యవేక్షణ ఉంటుందన్నారు. ఈకార ్య క్రమాన్ని తప్పించిన అధికారులకు 1951 నమూనా ప్రజాప్రతినిత్యా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మా భూమి కబ్జా చేయడానికి మీరెవరు..!



(మొదటి పేజీ తరువాయి ) :

మేము లాయర్‌ను పట్టుకుని మా భూమిపై కన్నేసిన వారందరికి గత రెండేళ్లుగా ఎప్పటికప్పుడు మా అన్నతో సహా హెచ్చరిస్తూ నోటీసులు ఇస్తూ వస్తున్నాము. అధికార పార్టీ నాయకులతో బేరాలు కుదుర్చుకున్నారని తెలిసినా మేము కొన్ని నెలల కిందట నుంచి మా భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు పట్టుకుని తహశీల్దార్,ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగి స్పందనలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాము. స్పందించిన అధికారులు ఈ భూమిని రెడ్ మార్కులో ఉంచారు. లాయర్‌ను పట్టుకుని కోర్టు ద్వార ఎవరు కొనాలని చూస్తున్నారో వారికి మా పెదనాన్నకు లాయర్ ద్వార నోటీసులు అందించాము,కోర్టును ఆశ్రయించి ఫిబ్రవరి నెలలో ఈ భూమిని ఎవరు కొనరాదు..అమ్మరాదని..ఇంజక్షన్ ఆర్డర్ కూడ ఇచ్చాము. ఆదోని రిజిస్టర్ కార్యాలయానికి కూడ అందచేశాము. కానీ సామాన్యులమైన మాపై అధికార పార్టీ నాయకులు గుడ్డెద్దు చేలో మేసినట్లు వారికన్ను మా భూమిపై పడి కనీస కనికరం చూపించకుండ ఇక్కడ పనవ్వదని కోర్టు నోటీసులు భేఖాతరు చేసి కర్నూలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రెడ్‌మార్కులో ఉన్న మా భూమిని రెండు నెలల క్రితం మామూళ్లు అందించి రిజిస్టర్ చేసుకున్నారని తెలిసింది. ప్రతి ఏడాది మాదిరిగానే యధావిధిగా శనివారం ఉదయం 7గంటల సమయంలో పొలంలో సాగుచేయడానికి వెళితే ఇది మాభూమి అంటూ మీరు సాగుచేయకూడదు పొలం నుండి బయటకు వెళ్లండని కొందరిని వెంట వేసుకునివచ్చి మా అన్న గంగన్న,పురుషోత్తంరెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డిలు మాపైన దౌర్జన్యానికి వచ్చారన్నారు. ఇదేంటి దశాబ్దాల నుండి మేమే సాగు చేయిస్తున్నాము..మా పేరిట అన్ని పాస్‌పుస్తకాలు,ఆర్ఓఆర్ అడంగల్, ఈసిలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుంచి రైతుభరోసా,పిఎం కిసాన్ నిధులు ,క్రాప్ లోను కూడ మాకే వస్తుందని ఈ భూమి మాది అని కాగితాలు చూపించినా అవన్ని మాకు తెలియదు ఈభూమి మేము ఇప్పుడు కొన్నామని మమ్మల్ని కాదని ఎవరైనా వ్యక్తులు పొలంలో దిగితే మీ అంతు చూస్తామని ఏమైన ఉంటే కోర్టులో తేల్చుకోండని మాపైన నానా దుర్భాషలాడుతూ దాడి చేయడానికి వస్తున్నారని భాదితులు బోరునవిలపించారు. మీ దగ్గర డబ్బులుంటే అధికారం ఉంటే మాలాంటి సామాన్యులపైన కన్నేస్తారా..?గత వారంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా ఏ పోలీసు మాకు రక్షణ కల్పించలేకపోయారని రెడ్డు మార్కులో ఉన్న భూమిని ఎలా రిజిస్టర్ చేస్తారన్నారు. ఏ అధికారుల చేతివాటంలేకపోతే ఇలా జరుగుతుంది..ఇంత తతంగం కొన్ని నెలలుగా జరుగుతున్నా స్థానిక నాయకులు నిమ్మకు నీరెత్తనట్లుగా ఉండడంలో అంతర్యమేమిటి..ఇదేనా మీరు చెప్పే రామరాజ్యం..ఇది రామరాజ్యం కాదు..రౌడీరాజ్యం..మా ప్రాణం పోయినా సరే మా భూమిలో మీ అడుగు పెట్టనివ్వమని భాదితులు గిరప్ప, సరస్వతి,దర్శన్ స్థానిక నాయకుల పేర్లు చెప్పి కబ్జా చేస్తున్న వారిపై మండిపడ్డారు.

## పగిడ్యాలలో ఇండోర్ స్టేడియం కోసం స్థలం పరిశీలించిన జిల్లా క్రీడల అధికారి రాజు

**పగిడ్యాల, సెప్టెంబరు 3. ప్రభాతవార్త :** పగిడ్యాల జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం స ్థలాన్ని నంద్యాల జిల్లా క్రీడల అధికారి ఎంఎన్వి రాజు, పోలీస్ హౌసింగ్ డిఇ సుదర్శనబాబు, ఎఇ శ్రీహరి, ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో – ఖో అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎంఎన్వి రాజు మాట్లాడుతూ జెడ్పీపాఠశాల క్రీడా మైదానంలో 50సెంట్ల స్థలంలో ఇండోర్‌స్టేడియం నిర్మాణం కోసం రూ. 1.20కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. స్థలం పరిశీలించి కొలతవేసి నివేధిక పంపుతామన్నారు. టెండరు వేసిన అనంతరం నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ ఎంఎన్వి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో **– ఖో అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ ఎపి శాప్** చైర్మెన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి చొరవతో ఎంతో కాలంలో ఎదురు చూస్తున్న క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. పగిడ్యాల క్రీడాకారులకు పుట్టినిల్లుఅన్నారు. జెడ్పీపాఠశాల. మోడల్‌స్కూల్ రెండు సమీపంలో ఉన్నందున ఇండోర్ స్టేడియం నిర్మించడం వల్ల గ్రామీణ క్రీడాకారులను ఎంతో ప్రోత్సహించినట్లు వుంటుందన్నారు. ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నా వారికి సరైన ప్రోత్సహం లేనందున రాణించలేకపోతున్నారన్నారు. గ్రామీణ క్రీడాకారులను తప్పనిసరిగా ప్రోత్సహిస్తామనీ పగిడ్యాలకు క్రికెట్ పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా శాప్‌చైర్మెన్ ఇండోర్ స్టేడియం మంజూరు చేయిస్తాననీ హామీ ఇచ్చారన్నారు. చెప్పిన మాటప్రకారం మంజూ చేయించినందున శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిదా ్ధర్థరెడ్డికి క్రీడాకారుల తరుపు అభినందనలు తెలిపుతున్నట్లు ఉమ్మడి జిల్లా ఖో – ఖో చైర్మెన్ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు, క్రీడా శ్రీ తోకల పీతాంబరరెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



.స్థలం పరిశీలిస్తున్న జిల్లా క్రీడల అధికారి, మాజీ జెడ్పీటిసి

# నగరాన్ని నందనవనం చేస్తాం - మేయర్

**- పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నట్లు మేయర్ వెల్లడి - ఎమ్మెల్యే హాఫిజ్, ఎంపీ సంజీవ్ కుమార్**



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న మేయర్, ఎంపీ, ఎమ్మెల్యే

**కర్నూలు మున్సిపాలిటి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** కర్నూలు నగరాన్ని నందనవనం చేస్తామని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. శనివారం 4వ వార్డులోని 2.71 కోట్లకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్‌తో పాటు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్, ఎంపీ సంజీవ్‌కుమార్‌లు శంఖుస్థాపన చేశారు. 2వ వార్డులో రూ.117.29 లక్షలతో కింగ్‌మార్కెట్ అభివృద్ధికి, 1వ వార్డులో రూ.10.00 లక్షలతో రాఘవేంద్రస్వామి ఆలయం నందు సిసి డ్రైన్ నిర్మాణానికి, 52వ వార్డులో రూ.84.00 లక్షలతో మున్సిఫ్‌కోర్టు, పాత సాయిబాబా ఆలయం సెంట్రల్ లైబ్రరీ సమీపంలోని సిసి డ్రైన్ నిర్మాణానికి తదితర వాటికి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని 2.71 కోట్లకు సంబంధించిన అభివృద్ధికి శ్రీకారం చుదుతుండగా అందులో 2.01 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులు ప్రతిపక్షపార్టీకి చెందిన వార్డుల్లోనే ఉన్నాయన్నారు. జగన్ ప్రభుత్వం కుల, మత, ప్రాంత బేధాలేకుండా పాలన అందిస్తున్నారడానికి ఇదే నిలువేత్తు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో నగరాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలన్నదే తమ అభిమతమన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు షాషావలి, మల్లికాబేగం, లతీఫ్, విజయ ప్రత్యూష, సోంపలి కృష్ణకాంత్, అర్షియా ఫర్హిన్, రాజేశ్వర్‌రెడ్డి, అహ్మద్, కో-అప్షన్‌మెంబర్ నయిం పాషా, డిఇఇ నరేష్, ఏఇలు హిమబిందు, రసూల్, రాచయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలి

– చెన్నైలో ఇంటర్‌షిప్ కోసం ప్లేస్‌మెంట్ డ్రైవ్



ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరైన విద్యార్థులు

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలంటే వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండాని సబ్జెక్టుపై పట్టుకలిగి ఉండాలని, విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హయ్యర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ అధ్వర్యంలో విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నైకి చెందిన బిఆర్ క్యారీజ్ సిఇఓ ధనుశేఖర్, మేనేజర్ గోపినాధ్, మురళీధరన్, సీనియర్ హెచ్ఆర్ నిఖీత్‌లాల్‌చాఒధీని వారి అధ్వర్యంలో ఈకార్య క్రమం నిర్వహించారు. మూడు నెలల ఇంటర్‌షిప్‌కు సంబంధించి ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఈడ్రైవ్‌లో మొత్తం 3 రౌండ్లలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభచూపిన విద్యార్థులకు చెన్నైలో ఇంటర్‌షిఫ్ కల్పించడం జరుగుతుంది. కళాశాలలో చదివే విద్యార్థులు రాబోయే రోజుల్లో విద్యా ప్రమాణలు పెంపునకు ప్లేస్‌మెంట్ల కోసం వ్యక్తిగత స్కిల్స్ సామార్థ్యాన్ని పెంచుకోవాలని, ఇంగ్లీషు సబ్జెక్టుపై అవగాహన కలిగి ఉండాలని భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెవిబి సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అఫీసర్ డా.యువిఎస్ కుమార్, కె సంపత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయం పరిశుభ్రంగా ఉండాలి



గ్రంధాలయని పరిశు భ్రతగా చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు క్రైం సెప్టెంబర్ 03 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని గ్రంధాలయంలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రామని నిర్వహించారు, ఈసందర్బంగా మనం మన గ్రాంధాలయం పరిశుభ్రత అనే ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలగే పుస్తకాలను ఎప్పటికప్పడు శుభ్రంగా ఉంచుకోవాలని పాతకాలు ముఖ్యంగా వారు పరిశుభ్రతకు ముఖ్య ప్రాధన్యత ఇవ్వాలని కోరారు, ఈకార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్, వెకంకటరత్నం పాఠకులు పాల్గొన్నారు.

## తప్పులు చేస్తున్న ఎంఇఓపై విచారణ జరపాలి - బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు



గ్రంధాలయని పరిశు భ్రతగా చేస్తున్న దృశ్యం

**నంద్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నంద్యాల మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న బ్రహ్మం తప్పులపై తప్పులు చేస్తున్నారని అతన్ని విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ డిమాండ్ చేశారు వివరాల్లోకి వెళ్లితే గతంలో గడివేముల మండలంలో పనిచేసిన ఎంఇఓ కొరటమద్ది యూపి పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని ఇద్దరు వంట వండుతుండగా ముగ్గరికి జీతాలు చెల్లించి ప్రజాధనం దుర్వినియోగం చేశారనే అంశంపై గతంలో ఫిర్యాదుచేశామన్నారు. విచారణ చేయకుండా హిందీటీచర్ నాగసుందరి కరోనా వ్యాధితో సెలవుల్లో ఉన్నప్పుడు సదరు టీచర్ స్కూల్‌లో లేనప్పుడు సిసిఎ రూల్స్‌కు విరుద్ధంగా తప్పుడు నివేదిక పంపి సస్పెన్షన్ చేయించారని అందుకు ఇంతవరకు అలవెన్స్ కూడ మంజూరు చేయకుండా వేదిస్తున్నారని ఫిర్యాదుచేశారు. ఎస్పీజి ఎయిడెడ్ ప్రైమరీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న విజయరాణి జీతాలు నిలిపివేశారన్న అరోపణపై ఫిర్యాదుచేశారు. ఈసమస్యలన్నింటికి ఓ వినతిపత్రంలో నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న అనురాధకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జయపాల్, రాజశేఖర్, దస్తగిరమ్మ, నాగసుందరి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా వినాయక నిమజ్జనం



**వెల్దుర్తి, సెప్టెంబర్3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో శనివారం వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్దలతో గత 4 రోజుల కిందట పూజాకార్యక్రమాలతో వినాయకమండపాల్లో కూర్చోబెట్టిన గణపయ్యలను ట్రాక్టర్‌పై ఊరేగింపుగా మేళతాళాలలో, యువత నృత్యాలు, మహిళల కోలాటాలతో, రంగులు చల్లుకుంటూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. లద్దగిరి రోడ్డులో ఉన్న హంద్రీనీవా కాలువలో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి ఎస్సై రామమెహన్‌రెడ్డి పోలీస్‌సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు.

# క్షణికావేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవదు



బాధిత కుటుంబసభ్యులకు చెక్కులుపంపిణీ చేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రవిరెడ్డి, సమీర్‌రెడ్డి, జడ్పీటిసి సుంకన్న ఏడిఏ, ఏఓలు

**-ఆత్మహత్య చేసుకున్న 7 మంది రైతుల కుటుంబాలకు రూ.49లక్షల చెక్కులు అందించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి...**

**వెల్దుర్తి, సెప్టెంబర్3, ప్రభాతవార్త :** క్షణికావేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి భరోసా ఇచ్చారు. స్థానిక రైతుసహాకార పరపతి సంఘం(సొసైటీ)లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థికసహాయమును చెక్కుల రూపంలో అందించేందుకు ఆమె రాష్ట్రవైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డోన్ ఏడిఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏఓ అక్బర్‌బాష, వైకాపా నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల అభివృద్ధికి ఎన్నో పథకాలు అందిస్తున్నారన్నారు. గతంలో లాగా కాకుండా మీ గ్రామంలోనే మీకు రైతుభరోసా కేంద్రం ఏర్పాటు చేసి సబ్సిడీపై ఎరువులు, పిచికారి మందులు, ట్రాక్టర్లు, వ్యవసాయపనిముట్లు, తదితర పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమన్నారు. రైతు కన్నీటిపర్యంతం కావడం తట్టుకోలేక జగనన్న రైతుల విషయంలో అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. మండలంలోని అల్లుగుండు, రత్నాపల్లి, రామళ్లకోట, నర్సాపురం, పిక్కిలివాని పల్లి, లక్ష్మీనగరం, చెరుకులపాడు గ్రామాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడి చనిపోతే వారి కుటుంబసభ్యులకు ఒక్కోక్కరికి రూ.7లక్షల రుపాయల చొప్పున దాదాపు రూ.49 లక్షల రుపాయలు మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఏ కష్టమొచ్చిన నారాయణరెడ్డి కుటుంబం ఉందని మరువవద్దని రైతులను ఆమె కోరారు. బాధిత రైతుల కుటుంబాలు కన్నీరుపెడుతుంటే ఎమ్మెల్యే సైతం ఉద్వేగానికి లోనై కాసేపటికి తేరుకున్నారు. తమ కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆర్థికంగా ఆదుకున్నందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆయా గ్రామాల నాయకులకు బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ ఏడిఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏఓ అక్బర్‌బాష, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, సూదేపల్లి శరభారెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, రామళ్లకోట డి.క్రిష్ణారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, మాధవస్వామి, రత్నాపల్లి రమణారెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, గుంటుపల్లి మహేంద్రారెడ్డి, వెంకటనాయుడు, ఆరిఫ్, మాలిక్‌బాష, సొసైటీ సిఇఓ రామక్రిష్ణ, సచివాలయం సిబ్బంది, ఆర్‌బికె సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్03, ప్రభాతవార్త ;** ప్రభుత్వం నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని జూబ్లీహాల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కళాశాల చైర్మన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, ఎంపీడీఓ గీతావాణి, 17 కంపెనీల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని, నిరుద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా ఉద్యోగాలు సాధించాలన్నారు. 1300 మంది హాజరు కాగా, 470 మందికి ఉద్యోగాలు లభించినట్లు చెప్పారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాలను నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీమోహన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



ఇస్మాయిల్ భాష అంజుమ్ ఆరా వెంకరాముడ హరికృష్ణారెడ్డి రాజశేఖర్ చంద్రమోహన్ సురేంద్రమోహన్

**పగిడ్యాల, సెప్టంబరు 3, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని వివిధపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును బట్టి మండల స్థాయి కమిటీ మండల స్థాయిలో 7 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందనీ మండల విద్యాశాఖ అధికారి సుభాన్ శనివారం విలేఖరులకు తెలిపారు. ఎస్. ఇస్మాయిల్‌భాష (హెచ్ఎం ఎంపిపిఎస్ ప్రాతకోట) శ్రీమతి అంజుమ్‌అరా ( ఎస్‌జిటీ ఎంపిపిఎస్ ఉర్దూ లక్ష్మాపురం) ఎం.వెంకటరాముదు (ఎస్‌జిటీ ఎంపిపిఎస్ బీరవోలు) డి.హరికృష్ణారెడ్డి (ఎస్‌జిటీ ఎంపిపిఎస్ తూర్పు వనములపాడు) పి.రాజశేఖర్ (ఎస్‌జిటీ ఎంపిపిఎస్ కొత్త ముచ్చుమర్రి) కె.చంద్రమోహన్ (ఎస్‌జిటీ ఎంపిపిఎస్ పాతముచ్చుమర్రి) టి.సురేంద్రమోహన్ (ఎస్‌జిటీ ఎంపిపిఎస్ ప్రాతకోట స్పెషల్) ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 5వ తేదీన స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం పాఠశాలలో పెట్టించి మధ్యాహ్నం సన్మాన కార్యక్రమానికి హజరుకావాలనీ, వచ్చిన వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేశామనీ మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు.

## గడపగడపకు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



**కల్లూరు, సెప్టెంబర్, ప్రభాతవార్త :** గడపగడపకు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన 29వ వార్డు ప్రజల నువ్వు చూసి ఆనందించిన ఎమ్మెల్యే కల్లూరు అర్బన్ 29వార్డులోని ఉద్యోగ నగర్ లో గడపగడప కార్యక్రమ శనివారం వార్డు కార్పోరేటర్ సంఘాల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అక్కడ పరిష్కరమయ్యే సమస్యల్ని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పోరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు కార్పోరేటర్లు దండులక్ష్మీకాంతరెడ్డి కాశపోగు జయరాముడు కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి కల్లూరు సింగిల్ విండో ప్రెసిడె ంట్ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న వేదావతి..



**హొళగుంద, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మార్లమడికి గ్రామం వద్ద ఉన్న వేదావతి(హగరి) ఉప్పొంగుతుంది. గత రెండ్రోజుల నుండి ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరదనీరు ఉధృతంగా రావడంతో హగరి వేదావతి నదికి పెద్దఎత్తున నీరు చేరింది. వంతెనపై ఐదడుగుల మేర నీరు చేరితే ఆంధ్రా-కర్ణాటక రాకపోకలు నిలిచిపోతాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఆత్మహత్యలు నివారించండి - మీ విలువైన జీవితాన్ని కాపాడుకోండి



శాంతిరాం ఆసుపత్రి మానసిక వైద్యులు ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**నంద్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమం సందర్భంగా బలవన్మరణాల నివారణపై ఈనెల 10వ తేది అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మానసిక వైద్య డాక్టర్లు కిశోర్‌కుమార్, సరిత, విష్ణుప్రియలు జిల్లా ఎస్పీని కలిసి అహ్వానించారు. ఈనెల 10వ తేదిన ర్యాలీలో మానసిక వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యవిద్యార్థులు, ఇతర వైద్యులు, మానసిక వైద్యులు ఈర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కలిగిస్తారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మానసిక వత్తిడి, క్షణికావేశంలో జీవితంలో కలిగే ఓటముల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. అటువంటివారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల ఆత్మహత్యలు నివారించవచ్చని తెలిపారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు మీ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా మీ కుటుంబ సభ్యులు జీవితాలను అంధకారంలోకి నెట్టివేసినవారు అవుతారు. ఈకార్యక్రమాన్ని పట్టణంలోని వైద్యసిబ్బంది అందరు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## 5న కోవెలకుంట్లలో గడప గడపకు మన ప్రభుత్వం

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ఈనెల 5వ తేదిన కోవెలకుంట్లలో యంయల్ఎ కాటసానిరామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో హాజరు అవుతారని యంపిడిఓ మహమ్మద్‌దౌలా శనివారము చెప్పారు. ఇందులో బాగంగా సోమవారము ఉదయం 8గంటలకు అయన కోవెలకుంట్లకు చేరుకుని అక్కడున్న కన్యకాపరమేశ్వరీ అలయలం పూజలు చేసిన అనంతరము అక్కడినుండే కార్యక్రమము ప్రారంబిస్తారని చెప్పారు. కావున మండల స్థాయి అదికారులందరు తప్పక హాజరు కావాలని అయన చెప్పారు.

## 7వ తేదీ వరకు ఈకెవైసి ప్రక్రియ పొడిగింపు



పంటనమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏఓ, సర్పంచ్

**పత్తికొండ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీ వరకు ఈకెవైసి ప్రక్రియను పొడిగించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు, సర్పంచ్ శ్రీరాములు తెలిపారు. శనివారం మండలంలోని చక్రాల గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు తావులేకుండ ఈపంట నమోదు కార్యక్రమం పారదర్శకంగా పూర్తి చేయాలని రైతుభరోసా కేంద్ర సిబ్బందికి చెప్పడం జరిగిందన్నారు. ఈకెవైసి చేయించుకోని రైతులకు పిఎం కిసాన్, రైతుభరోసా డబ్బులు తమ అకౌంట్లలో జమ చేయబడవన్నారు. ప్రతిఒక్క రైతు తప్పకుండ ఈపంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్‌భాషా, మహేష్, గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సునయన, విఆర్ఓ రవి, గ్రామ తలారులు, సర్వేయర్లు, వాలంటరీలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలను అకట్టుకుంటున్న చేనేత కళానైపుణ్యం



చేనేత హస్తకళ ప్రదర్శనను ప్రారంభించిన మాజీ ఎంపీ టిజి వెంకటేష్

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయం తరువాత ప్రధానమైన చేనేత పరిశ్రమను ప్రపంచ దేశాలను అబ్బురపరిచే కళానైపుణ్యం గల హస్తకళాకారులు భారతదేశంలో ఎంతోమంది ఉన్నారని వారికి ఉపాధికరువై జీవనోపాధి వెత్తుకోవడం విచారకరమని మాజీ ఎంపి టిజి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం కర్నూలులో దేవి ఫంక్షన్ హాల్‌లో హస్తకళ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. నిరుద్యోగ శ్రేయస్సు కోసం వారి జీవన ఉపాధి కోసం ప్రభుత్వం మీద అధారపడకుండా, నిరుద్యోగులుగిఆ మిగిలిపోకుండా సమాజ శ్రేయస్సుకై వందమంది కళాకారులు స్వయం సహకార సంఘంగా ఏర్పడి చేనేత హస్తకళల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్నారని వారిని అభినందించవచ్చన్నారు. కళాకారులు తయారుచేసుకున్న చేనేత వస్త్రాలు హస్తకళారూపాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రదర్శనలు ఏర్పాటు చేసి విక్రయాలు జరపడం ద్వారా కళాకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. వినియోగదారులకు వస్త్రధరల్లో లాభసాటిగా ఉంటుందన్నారు. ఈప్రదర్శన ద్వారా దాదాపు 100 మంది పరోక్షంగా వందలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. ఈప్రదర్శనలకు పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు.

## గణేష్ నిమజ్జనం బందోబస్తుకు పోలీస్‌శాఖ అప్రమత్తం

**-మొత్తం 609 మంది సిబ్బంది నియామకం**



పట్టణంలో మార్చ్‌ర్యాలీ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జనానికి పోలీసులు భారీఎత్తున బందోస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన సమావేశంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిమజ్జనంలో భాగంగా వినాయక విగ్రహాలు నిర్ణయించిన రూట్ మ్యాప్ ప్రకారం పోవాలని ఏమాత్రం ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజెలు ఏర్పాటు చేయకూడదన్నారు. అడిషనల్ ఎస్పీ అర్ అడ్మిన్ రమణ, డిఎస్పీలు మహేశ్వర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ డిఎస్పీ రామాంజినాయక్‌ల అధ్వర్యంలో పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించారు. బాలాజీ కాంప్లెక్స్, శ్రీనివాససెంటర్, ఆత్మకూరు బస్టాండ్, సంజీవనగర్ గేట్, మున్సిపల్ కార్యాలయం, బొమ్మలసత్రం, తహశీల్దార్ కార్యాలయం మీదుగా ఈకవాతు నిర్వహించారు. కవాతులో పట్టణంలో ప్రజలు అసక్తిగా గమనించారు. ప్రజలకు పోలీస్ సిబ్బంది ఎల్లవేళల అండగా ఉంటామని అసాంఘీక శక్తులపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బందోబస్తుకు ముగ్గురు డిఎస్పీలను, 15 మంది సిఐలను, 35 మంది ఎస్ఐలను, 475 మంది పోలీస్‌కానిస్టేబుళ్ళను, 44 మంది ఏపిఎస్‌పి బెటాలియన్ సిబ్బంది, 20 మంది ఎఆర్ కానిస్టేబుళ్ళను 15 మంది స్పెషల్‌పార్టీ సిబ్బందిని కలిపి 609 మంది పోలీస్‌లను పట్టణంలో బందోబస్తుకు ఏర్పాటు చేశారు. బందోబస్తు సందర్బంగా పట్టణంలో అనేక అంక్షలు విధించారు. పట్టణంలోకి వచ్చే బస్సులను 2 గంటల అనంతరం రూట్‌లను మార్చారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా పట్టణంలో నిర్వహించుకోవాలని సూచించారు.